నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023 | PEDDAPALLI | 3

# కరీంనగర్ నుంచే అగ్గి పుట్టాలి

ఆ అగ్ని కీలల్లో కాంగ్రెస్, బీజేపీ కొట్టుకుపోవాలి..

మరోసారి తప్పు చేయద్దు.. గోస పడద్దు

- కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగులనే
- ఆయనపై పోటీ అంటేనే భయపడుతున్నరు
- బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ ఆశీర్వదించాలి
- మీరు వేసే ప్రతి ఓటూ కేసీఆర్‌ను బలపరుస్తుంది
- మరోసారి గెలిస్తే మరిన్ని కొత్త పథకాలు
- చిల్లర రాజకీయాలు చేసెటోళ్ల మాటలు నమ్మద్దు
- బండి సంజయ్ ఎంపీగా గెలిచి చేసిందేమీ లేదు?
- కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

.. 2లో



కరీంనగర్: ప్రజా ఆశీర్వాద సభలో నినదిస్తున్న మంత్రి కేటీఆర్



కరీంనగర్: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

2009 నవంబర్ 29న అల్గునూర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్ట్ అయినప్పుడు అంటుకున్న అగ్గి తెలంగాణ వచ్చే వరకు ఆరలేదని, ఇప్పుడు నవంబర్ 30న మళ్లీ కరీంనగర్‌లో అగ్గి పుట్టాలని, ఆ అగ్ని కీలల్లో కాంగ్రెస్, బీజేపీ దహించుకుపోవాలని, కొట్టుకుపోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌కు మరోసారి కాబోయే ఎమ్మెల్యే గంగుల కమలాకరేనని స్పష్టం చేశారు. ఆయనపై పోటీ అంటే పోచమ్మ గుడి ముందు కట్టేసిన పొట్టేలులాగే ఉంటుందని, అందుకే భయపడి తలో దిక్కు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం కరీంనగర్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్‌కో బీజేపీకో ఓటేసి రాష్ట్రాన్ని ఢిల్లీ చేతిలో పెడదామా..? మన బీఆర్ఎస్ అభ్యర్థులకు వేసి తండ్రి లాంటి కేసీఆర్ చేతిలో పెడదామా..? ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తప్పు చేసి 58 ఏండ్లు గోసపడ్డామని, ఇప్పుడు మరో తప్పు చేసి ఆ పరిస్థితులను పునరావృతం చేసుకోవద్దని సూచించారు.

**- కరీంనగర్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)**



మంథని: బీఆర్ఎస్‌లో చేరిన ముత్తారం మండలం మైదబండ యువకులకు కండువాలు కప్పుతున్న మంథని అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

# మాయమాటలు నమ్మద్దు

మోసం చేసే వాళ్లను ప్రజలు గుర్తించాలి

- ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట

.. 8లో

# కాంగ్రెస్‌లో కలకలం

పెద్దపల్లి : రాజీనామా లేఖలతో మాజీ ఎంపీపీలు సీ సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, ఓదెల జడ్పీటీసీ గంటా రాములు



- పెద్దపల్లి జిల్లాలో పార్టీకి భారీ షాక్
- మూకుమ్మడిగా సీనియర్ల రాజీనామా
- అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనకు ముందురోజే భారీ కుదుపు
- నేడో రేపో వీడనున్న మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు
- భగ్గుమంటున్న అంతర్గత విభేదాలు
- బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపణలు
- పార్టీని రేవంత్‌రెడ్డి జేబు సంస్థగా మార్చుకున్నారని ధ్వజం

.. 2లో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనకు ముందు రోజే పెద్దపల్లి జిల్లాలో ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. తమకు తీవ్ర అన్యాయం జరిగిందని సీనియర్ నాయకుడు సీ సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ స్ట్రాటజికల్ కమిటీ సభ్యుడు, ఓదెల జడ్పీటీసీ గంటా రాములు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి మూకుమ్మడిగా రాజీనామా చేయడం పార్టీలో కలకలం సృష్టించింది. పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమంటుండగా.. నేడో, రేపో మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌ను వీడనున్నట్టు తెలుస్తోంది. పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన జేబు సంస్థగా మార్చుకున్నారని రాజీనామా చేసిన నాయకులు ధ్వజమెత్తుతుండడం ఆ పార్టీలో అంతర్యుద్ధం బయటపడుతున్నది.

*- పెద్దపల్లి, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ)*

# వెలుగులు నింపేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

.. 8లో

- కాంగ్రెస్‌వి అమలు కాని హామీలు
- 60 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- బొగ్గు కార్మికులపై కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- కోరుకంటి ప్రజా అంకితయాత్రకు బ్రహ్మరథం

యైటింక్లయిన్‌కాలనీ: వీకేపీ గనిపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి





కాల్వశ్రీరాంపూర్: పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

# మరోసారి ఆదరించండి

- నియోజకవర్గాల రూపురేఖలు మారుస్త
- బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి
- మ్యానిఫెస్టోతో గులాబీదళంలోకి భారీగా చేరికలు
- సంక్షేమ పథకాలతో బెంబేలెత్తుతున్న ప్రతిపక్షాలు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 8లో

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

.. 7లో

- ఈనెల 30 వరకు ఓటు నమోదుకు అవకాశం
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- జిల్లా కేంద్రంలో ఓటరు అవగాహన ముగింపు ర్యాలీ



పెద్దపల్లి: మాట్లాడుతున్న ముజామ్మిల్ ఖాన్